# అర్ధరాత్రి అయినా అందుబాటులో ఉంటా

- 70ఏండ్లలో జరుగని అభివృద్ధి నాలుగేండ్లలో చేశా
- ఉత్తమ్ దంపతులకు పదవులపైనే సోయి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- మేళ్లచెర్వు మండలంలో విస్తృత ప్రచారం


మేళ్లచెర్వు : వెంకట్రామాపురం ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మేళ్లచెర్వు, నవంబర్ 20 : రాష్ట్ర ప్రజలు తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని ఎర్రగట్టు తండా, వెంకట్రామాపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో కొందరికి స్వతంత్ర గుర్తులు ఇప్పించి వాటినే నమ్ముకున్న ఉత్తమ్ కావాలా... అర్ధరాత్రి అయినా అందుబాటులో ఉండే సేవకుడు కావాలో నియోజకవర్గ ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు. స్థానికుడిని కాబట్టి నియోజకవర్గంపై తనకు పూర్తిస్థాయి అవగాహన ఉందని తెలిపారు. నియోజకవర్గంలో 70ఏండ్లలో జరుగని అభివృద్ధిని కేవలం నాలుగేండ్లలో చేసి చూపానన్నారు. రైతులకు రైతుబంధు, బీమాను అందించడంతో పాటు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాను అందిస్తున్న ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. 3గంటలు కరెంటు చాలనే వాళ్లను ఓడించాలన్నారు . ఉత్తమ్ దంపతులకు పదవులపై ఉన్న సోయి ప్రజల బాగోగులపై లేదన్నారు. చేసిన అభివృద్ధి పనులు చూపుతూ నియోజకవర్గంలో తాను ఓట్లు అడుగుతుంటే ఉత్తమ్ మాత్రం ఉత్తి మాటలు చెబుతూ ఓటర్లను మాయ చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రోలర్, రోటీమేకర్, ట్రాక్టర్ వంటి గుర్తులను పెట్టించి గెలవాలని ఉత్తమ్ చూస్తున్నాడన్నారు. ఓటర్లు ఈ విషయాన్ని గ్రహించి కారు గుర్తును మంచిగా గమనించి ఓటు వేయాలని సూచించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా అమలు కావడం లేదన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తే సీఎం కేసీఆర్ గిరిజినుల అభివృద్ధి కోసం కృషి చేయడంతో పాటు వారి తండాల్లో వారే పాలన చేసుకునేలా తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయన్నారు.

### అడుగడుగునా ఘన స్వాగతం

ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే సైదిరెడ్డికి ఆయా గ్రామాల నాయకులు, మహిళలు కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. పటాకులు పేల్చి తమ ఆనందాన్ని చాటుకున్నారు . మహిళలు బొట్టు పెట్టి, మంగళహారతులతో నీరాజనం పలికారు. తమ తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు బేత కల్పనావీరనాగిరెడ్డి, భూక్యా పద్మా సైదా, పందిళ్లపల్లి శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోగాల బాలవెంకట్‌రెడ్డి, నాయకులు రామలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జక్కుల వీరయ్య, సైదులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వెంకట్రాంపురంలో ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ కార్యకర్తలు


పాలకవీడు : జాన్‌పహాడ్ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

# రాష్ట్రంలో బీఆర్ఎస్‌దే అధికారం

- బీఆర్ఎస్ రాష్ట నాయకుడు పొన్నాల లక్ష్మయ్య
- జాన్‌పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు

పాలకవీడు, నవంబర్ 20 : రాష్టంలో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకొచ్చి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. మండలంలోని జాన్‌పహాడ్ దర్గాను సోమవారం ఆయన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలిసి దర్శించుకున్నారు. అనంతరం పొన్నాల విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొని చాలా ఏండ్లుగా పని చేసినట్లు తెలిపారు. ఆ పార్టీలో ఆత్మగౌరవం లేదని భావించి సీఎం కేసీఆర్ విధానాలు, పద్ధతులు నచ్చి బీఆర్ఎస్‌లోకి వచ్చినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికలో బీఆర్ఎస్ అధిక స్థానాలు గెలుపొందాలని జాన్‌పహాడ్ సైదన్నను వేడుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 100 సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో తాను గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యేతో కలిసి లక్ష్మయ్య స్వామికి చాదర్‌ను సమర్పించారు. దర్గా ముజావర్ జానీ సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. కాసోజు శంకరమ్మ , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రమణానాయక్, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు కిష్ట పాటి అంజిరెడ్డి, నాయకులు సత్యనారాయణరెడ్డి, రవినాయక్, నవీన్ నాయక్, వెంకట్‌రెడ్డి, సతీశ్ పాల్గొన్నారు.

### చింతలపాలెం మండలంలో ప్రచారం

చింతలపాలెం : వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంతో పాటుగా దొండపాడు, గుడి మల్కాపురం, గాంధీనగర్ తండా గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో అమరుడు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడగడపకు బీఆర్ఎస్ విస్తృత ప్రచారం


హుజూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత

మఠంపల్లి, నవంబర్ 20 : హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన శానంపూడి సైదిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జడ్పీటీసీ జగన్‌నాయక్ కోరారు. మండలంలోని బక్కలచ్చి తండాలో సోమవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించిన శానంపూడి సైదిరెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి రమావత్ రవీంద్రనాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల, : నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపునకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 14,4వ వార్డులో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సైదులు, కౌన్సిలర్లు బాష, సాయి, గ్రంథాలయం చైర్మన్ మార్కండేయ, నాయకులు పాల్గొన్నారు.

గరిడేపల్లి, నవంబర్ 20 : సబ్బండ వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని కావున వచ్చే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పలువురు నాయకులు కోరారు. మండల కేంద్రంతో పాటు కీతవారిగూడెం, లచ్యాతండా, కొత్తగూడెం, కుతుబ్‌షాపురం, కట్టకొమ్ము తండా, కొండాయిగూడెం గ్రామాల్లో సోమవారం ఆయన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మండవ నాగేశ్వర్‌రావు, కుక్కడపు గుర్వయ్యా, అంజయ్యా, కుతుబ్‌షాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు కారింగుల సతీశ్, సర్పంచ్ నల్లపాటి వీరమ్మాభాస్కర్, యూత్ అధ్యక్షుడు నాగుల్‌మీరా, సురేశ్, నవీన్, నాయకులు అమరగాని లక్ష్మణ్, హుస్సేన్, తెలబాటి వెంకటేశ్, సురేశ్, వేణు, శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి తాళ్లూరి లక్ష్మీనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు జోగు అరవిందరెడ్డి, మన్సూర్ అలీ, గుర్వయ్యా, సుధీర్, నాయకులు మాశెట్టి శ్రీహరి, మేకల శోభన్‌బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మహేష్, బచ్చు కృష్ణయ్య, నాగయ్యా, గులాం తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని వేపలసింగారం, మర్రిగూడెం, లింగగిరి, బూరుగడ్డ, లక్కవరం, అమరవరం, గోపాలపురంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు సలీమారంజాన్, అన్నెం శిరీష, గుండెపంగు సౌజన్య, నరేశ్, ఎంపీటీసీ రాజారావు, నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొడ్డ నర్సింహారావు, అలీ, నాగలింగం, పరశురాం, కొండారెడ్డి, ఉదయ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ గెలుపును కోరుతూ పట్టణంలోని 211వ బూత్‌లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి రజిత సోమవారం ఇంటి ఒంటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, అమర్, తండు సాయిరాం, హరికృష్ణ, దొంతిరెడ్డి పద్మ, దొడ్డ నర్సింహారావు, నగేశ్ రాథోడ్, మీసాల కిరణ్, శరత్, చంద్రమౌళి, పిచ్చయ్యా, గోవిందరావు, కౌన్సిలర్లు జక్కుల శంభయ్యా, అట్లూరి మంజుల, అస్మానసీర్, దొంగరి మంగమ్మ, మైనార్టీ నాయకులు షఫీ పాల్గొన్నారు.

మఠంపల్లి : రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మండలంలోని ఎన్‌సీఎల్ సిమెంట్ పరిశ్రమలో, సిమెంట్ ఇటుకల కంపెనీలో సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు పులుసు నరేశ్, కార్మికులు, సోదరులు పాల్గొన్నారు.


నేరేడుచర్ల: 14వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం


గరిడేపల్లి : కట్టకొమ్ముతండాలో ప్రచారం


మఠంపల్లి : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు